బతుకమ్మ.. బతుకమ్మ.. ఉయ్యాలో..

జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో అలంకరించిన బతుకమ్మలను పట్టణ, గ్రామ కూడళ్లలో పెట్టి మహిళలు, యువతులు, విద్యార్థినులు ఆనందంగా ఆడిపాడారు. ఊరూవాడా బతుకమ్మ పాటలతో హోరెత్తాయి. దీంతో సందడి వాతావరణం నెలకొంది.

– సాక్షి నెట్‌వర్క్


భువనగిరి : ప్రగతి నగర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


యాదగిరిగుట్ట : బతుకమ్మ వేడుకలో పాల్గొన్న ప్రభుత్వ విప్


భూదాన్‌పోచంపల్లి : దంతూర్‌లో..


అడ్డగూడూరులో..


యాదగిరిగుట్ట రూరల్: మహబూబ్‌పేటలో..


బొమ్మలరామారం : నాగినేనిపల్లిలో..


తుర్కపల్లిలో..


ఆలేరులో..


ఆలేరులో..


మోటకొండూర్‌లో..


బతుకమ్మ ఆడుతున్న మహిళలు


రామన్నపేటలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు


బొమ్మలరామారం : రంగాపూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


వలిగొండ : బతుకమ్మ ఆడుతున్న మహిళలు


ఆత్మకూరు(ఎం) : పల్లెర్లలో..


యాదగిరిగుట్ట : శ్రీరాంనగర్‌లో..


చౌటుప్పల్ : బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు


రామన్నపేట : సిరిపురం లో..







బతుకమ్మలతో చిన్నారులు, యువతులు, మహిళలు

క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌లో చేరిక


పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని వా చ్య తండా మాజీ సర్పంచ్ వాంకుడోత్ దేవిలాల్ నాయక్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ఆదివారం మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణకు కేసీఆర్ పాలనే శ్రీరామ రక్ష అని అన్నారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల కన్వీనర్ నర్రి నర్సింహ్మా,సింగిల్‌విండో మాజీ చైర్మన్ గడ్డం మురళిధర్‌రెడ్డి,నాయకులు శివరాత్రి విద్యాసాగర్, శంకరచారి,రాచకొండ గిరి,గడ్డం పెంటయ్య పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం


అన్నదానం చేస్తున్న ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు

చౌటుప్పల్ : అమవాస్యను పురస్కరించుకుని పట్టణ కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంచికంటి భాస్కర్‌గుప్త, కాంశెట్టి చంద్రశేఖర్, తడకమళ్ల శ్రీనివాస్, నాంపల్లి శ్రీనివాస్, దాచేపల్లి శ్రీనివాస్, శోభన్‌బాబు, నీల రమేష్, నీల సత్యనారాయణ, కృష్ణ, భాస్కర్ పాల్గొన్నారు.

ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

ఆలేరురూరల్ : ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. ఆలేరు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించకుంటే ప్రజలతో కలిసి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చౌడబోయిన కనకయ్య, గొట్టిపాముల శ్రీనివాస్, కందుల మధు, ఆంజనేయులు, పోతు ప్రవీణ్, భిక్షపతి పాల్గొన్నారు.

రజక వృత్తిదారుల సంక్షేమానికి పాటుపడాలి

రామన్నపేట : రజక వృత్తిదారుల సంక్షేమానికి ప్రభుత్వం పాటుపడాలని సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆవనగంటి స్వామి, మండల గౌరవాధ్యక్షుడు బొడ్డుపల్లి లింగయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన రజక వృత్తిదారుల మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెల 26న చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించాలన్నారు. మండల అధ్యక్షుడు కొండూరి శంకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పొన్న ఉప్పలయ్య, నడిగోటి లింగయ్య, పాండు, అక్కెనపల్లి లింగయ్య, నడిగోటి రమేష్, యాదయ్య, రవి, దావనూరి మల్లేష్ పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేయాలి

వలిగొండ : మండలంలోని వర్కట్‌పల్లిలో గల వాటర్ ప్లాంట్‌కు మరమ్మతులు చేయడంతో మరో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. ఆదివారం గ్రామంలోని పనిచేయని వాటర్‌ప్లాంట్ వద్ద ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరు బుచ్చిరెడ్డి,మెట్టు రవీందర్ రెడ్డి, చేగురి నరసింహ, మాడుగుల వెంకటేశం, ఆకుల మారయ్య, గోగు కిష్టయ్య, గౌరమ్మ, సాయమ్మ, కందుకూరి బాలమ్మ, అండాలు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు పంపిణీ చేయాలి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జిబ్లక్‌పల్లిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పేదలకు పంపిణీ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కోట రాంచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం సీపీఎం ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండలకార్యదర్శివర్గ సభ్యుడు మంచాల మధు, సామ జంగారెడ్డి, సత్తిరెడ్డి, మల్లారెడ్డి, పాండురంగారెడ్డి, సుధాకర్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

తుర్కపల్లి : మండలంలోని పల్లెపహాడ్ గ్రామంలో చావా, కోట ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం భువనగిరి ఆర్కే ఆస్పత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ఎస్ఐ తక్యూద్దీన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజుకుమార్, కోట పౌండేషన్ సభ్యులు విజయ్, అజయ్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని వంకమామిడి గ్రామానికి చెందిన జింక బాలమ్మకు మంజూరైన రూ.2.50 లక్షల ఎల్‌ఓసీని ఆదివారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బొడిగె శంకరయ్య, మాజీ ఉపసర్పంచ్ జింక జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో సంబరాలు

భువనగిరి : ప్రధాని నరేంద్ర మోదీ జీఎస్టీ తగ్గింపుపై ప్రసంగించడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక వినాయకచౌరస్తా వద్ద సంబురాలు జరుపుకున్నారు. బాణా సంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, కార్యదర్శి మేడి కోటేష్, నాయకులు లక్ష్మీనారాయణ, శ్రవణ్‌కుమార్, వెంకట్ నాగరాజు, మల్లీకార్జున్, ఉషాకిరణ్, స్వామి, ముత్యాలు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీల ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జలాల్‌పురం గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, జిల్లా నాయకుడు గోరంటి శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో పార్టీ గ్రామశాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుండ్ల మహేశ్, ఉపాధ్యక్షుడిగా ఎదుల్ల శ్రీధర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శిగా బైరు శివాజీ, సహాయ కార్యదర్శిగా మహాంకాళి శ్రీకాంత్, ప్రచార కార్యదర్శిగా వడ్డేపల్లి జగదీశ్వర్, కార్యవర్గ సభ్యులుగా బైరు రాంచంద్రం, సయ్యద్ గాలిబ్‌సాబ్, మహాంకాళి రాములు, జిల్కపల్లి నర్సింహారెడ్డి ఎన్నికయ్యారు. యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడిగా పిట్ట శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా బైరు హరి, ప్రధానకార్యదర్శులుగా బండ బాలకృష్ణారెడ్డి, ఎండీ గౌస్‌పాష, కిసాన్‌సెల్ అధ్యక్షుడిగా కేసారం శ్రీకాంత్‌రెడ్డి, ఓబీసీ సెల్ అధ్యక్షుడిగా పాలకూర్ల ఆగయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షునిగా మహంకాళి బుగ్గయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్కపల్లి దర్శన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, నవీన్, పిట్ట శ్రీని వాస్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, ఉపేందర్‌పాల్గొన్నారు.

ఆలేరు రూరల్ : మండలంలోని కొల్లూరు గ్రామంలో కుమ్మరి సంఘం గ్రామశాఖ నూతన కమిటీని ఆదివారం మండల అధ్యక్షుడు గంగదారి సుధీర్‌కుమార్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా కట్కూరి రవి, ఉపాధ్యక్షుడిగా కట్కూరి గోపి, ప్రధాన కార్యదిర్శిగా కట్కూరి కట్కూరి కరుణాకర్, కోశాధికారిగా కట్కూరి భిక్షపతి, సభ్యులుగా కట్కూరి ఉప్పలయ్య, చంద్రయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, రాములు, నర్సింహులు, అశోక్, బాలరాజు, భాను తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిగా సోములు

రామన్నపేట : భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిగా రామన్నపేటకు చెందిన గొరిగె సోములు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం


చౌటుప్పల్ రూరల్ : దండుమల్కాపురంలో నీటి బావులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి


చౌటుప్పల్ : కంటి పరీక్షలు చేయించుకుంటున్న వృద్ధుడితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

చౌటుప్పల్ రూరల్: కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలంలోని దండుమల్కాపురం,చిన్నకొండూరు గ్రామాల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులతో పాటు చిన్నకొండూరు లో హెచ్‌ఎండీఏ నిధులు రూ.15లక్షలతో నిర్మించిన రజక భవనాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలతో ఆయన మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పబ్బు రాజుగౌడ్, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, ఏఓ ముత్యాల నాగరాజు, ఎంపీఓ ఊట్కూరి అంజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి పాల్యాయి రమాదేవి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయ దేవేందర్,అందోల్ మైసమ్మ దేవాలయ చైర్మన్ చిలుకూరి మల్లారెడ్డి, చిట్టంపల్లి శ్రీనివాస్,బక్క శ్రీనాద్,చెన్నగోని అంజయ్య,మునుకుంట్ల నర్సింహ్మా,అర్ర వెంకట్‌రెడ్డి, ఆనంద్,గౌస్‌ఖాన్,రాచకొండ భార్గవ్,బత్తుల విప్లవ్,మొగుదాల రమేష్,బోడిగే బాలకృష్ణ, శివకృష్ణ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

మండలంలోని పంతంగి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చీరిక అంజిరెడ్డి ఇటీవల మృతి చెందాడు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదివారం అంజిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, నాయకులు పబ్బు రాజుగౌడ్, బోయ దేవేందర్, చెన్నగోని అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఊర చెరువు సుందరీకరణ పనులకు శంకుస్థాపన

చౌటుప్పల్ : పట్టణంలోని ఊర చెరువును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఊర చెరువు సుందరీకరణ పనులకు ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మున్సిపల్ కమీషనర్ గుత్తా వెంకట్రామ్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరం ప్రారంభం

పట్టణ కేంద్రంలో ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆస్పత్రి సౌజన్యంతో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి వచ్చినవారికి స్వయంగా భోజనం వడ్డించారు. అనంతరం వారితో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మాజీ ఎంపీపీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మునుగోడు కాంగ్రెస్ ఎన్నికల ఇన్‌చార్జ్ పబ్బు రాజుగౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ వైస్‌ఎంపీపీ ఉప్పు భద్రయ్య, మాజీ సింగిల్‌విండో చైర్మన్ చెన్నగోని అంజయ్య, మున్సిపల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నర్సింహ, బోయ దేవేందర్, నాయకులు పాశం సంజయ్‌బాబు, హన్నుభాయ్, జంగయ్య, సైదులు, ఎండి.బాబాషరీఫ్, విప్లవ్‌కుమార్, శ్రీకాంత్, బొడిగె బాలకృష్ణ, లింగస్వామి, వర్కాల రాము, పాల్గొన్నారు.

నేటి నుంచి దుర్గా దేవి నవరాత్రోత్సవాలు

భువనగిరి : దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. పట్టణంలోని నల్లగొండ చౌరస్తా, వినాయకచౌరాస్తా, సాయిబాబా ఆలయం, హన్మాన్‌వాడ, హౌజింగ్‌బోర్డు కాలనీ తదితర ప్రాంతాలో మండపాలను సిద్ధం చేశారు.

మోత్కూరు : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు మున్సిపాలిటీతో పాటు వివిధ గ్రామాలలో భక్తులు ఏర్పాట్లు చేశారు. సోమవారం నుంచి అక్టోబర్ 2 వరకు ఈ వేడుకలు జరుగనున్నాయి. అమ్మవారిని రోజుకో రూపంలో అలంకరించి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ నెల 22వ తేదీన బాలా త్రిపుర సుందరిగా, 23న గాయత్రి దేవిగా, 24న అన్నపూర్ణదేవిగా, 25న కాత్యాయనిదేవిగా, 26న మహాలక్ష్మిదేవిగా, 27న లలితాదేవిగా, 28న మహాచండి దేవిగా, 29న సరస్వతి దేవిగా, 30న దుర్గాదేవిగా, అక్టోబర్ 1న మహిశాసురమర్ధినిగా, అక్టోబర్ 2న రాజ రాజేశ్వరి దేవిగా అమ్మవారు దర్శనం ఇవ్వనున్నారు.


భువనగిరిలో దేవి నవరాత్రి ఉత్సవాలకు సిద్ధమైన మండపం

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి


భువనగిరిటౌన్ : కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


మోత్కూరు : కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులర్పిస్తున్న పద్మశాలీలు


భూదాన్‌పోచంపల్లి : కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న చేనేత నాయకులు


చౌటుప్పల్ : కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పద్మశాలీలు


వలిగొండలో..


ఆలేరులో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పద్మశాలీ సంఘం నాయకులు

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో బీసీ సంఘం, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్‌బాపూజీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పూలే విగ్రహం వద్ద లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గొట్టిపాముల బాబురావు, ఏఐటీయూసి రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, మాటూరి అశోక్, కిష్టయ్య, శ్రీనివాస్ ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, బర్రె జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు: మండల కేంద్రంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు మొరిగాడి వెంకటేష్‌గౌడ్, బేతిరాములు, పాశికంటి శ్రీనివాస్, పంతం కృష్ణ, గట్టు రాజు, తునికి గణేష్, బాసాని ప్రశాంత్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం సభ్యులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం పట్టణ అధ్యక్షుడు పాశికంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చిక్క శ్రవణ్‌కుమార్, బేతి రాములు, బింగి నర్సింహులు, బడుగు జాహంగీర్, బడుగు జాహంగీర్, అడెపు బాలస్వామి, బేతి రాములు, గుట్టు రాజు, అశోక్, మెరుగు శ్రీధర్, సంతోష్, మధు, వెంకటేష్, కృష్ణ, నాగరాజు, చందు, ఉమేష్, ఆంజనేయులు, శ్రీశైలం, గణేష్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం నాయకులు రచ్చ గోవర్ధన్, నోముల యాదగిరి, సుల్తాన్ పురుషోత్తం, ఎలగందుల మహేష్, గాడిపెల్లి ఉదయ్‌కుమార్, రచ్చ భిక్షపతి పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో పద్మశాలీ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గంజి వెంకటేశ్వర్లు, సాయిని యాదగిరి, దొంత శ్యాంసుందర్, నామాల జగన్మోహన్, పెండెం విఘ్నేష్, గర్దాసు మనోహర్, గంజి నారాయణ ,దొంత శంకరయ్య, ఐటీ పాముల కుమార్, జిల్లా నందయ్య, గంజి బాల నరసింహ, రాపోలు శ్రీనివాస్, వంగరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మోత్కూరు మున్సిపాలిటీ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంని నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కూరపాటి రాములు, ఉపాధ్యక్షుడిగా ఎలగందుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శులుగా పసునూరి యాదయ్య, జెల్ది సత్యనారాయణ, జోగు రామచంద్రం, కోశాధికారిగా నోముల రమేష్, పోచం రాజు, తెలంగాణ రాష్ట్ర కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీనర్సయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పోచం సోమయ్య, పద్మశాలీ సంఘం నాయకుడిగా పోచం కన్నయ్య, చేనేత సహకార సంఘం కార్యదర్శిగా గంగుల నర్సయ్య, వేముల నర్సయ్య, చుంచు లక్ష్మయ్య, పెండెం శ్రీనివాస్, వంగరి రాములు, కొక్కుల సత్యనారాయణ పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ..

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి, మండల నాయకులు మర్రి కమల్‌నాథ్, వల్లపు రాజు, బిరుదు శ్రీనివాస్, ఎ.రాజు, శ్రీకాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో ఆదివారం పద్మశాలి మహాజన సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు, నాయకులు ఏలే భిక్షపతి, సూరెపల్లి శ్రీనివాస్, బుచ్చమ్మ, భారత బాలరత్నం, అంకం మురళి, పద్మశాలి కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, గంజి కృష్ణ, రుద్ర శ్రీశైలం, భోగ నర్సింహ, చింతకింది రమేష్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మాజీ మంత్రి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని ఆదివారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ స్మారక సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని చిన్నకొండూర్ చౌరస్తాలోని ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ స్మారక సమితి అధ్యక్షుడు బడుగు లక్ష్మయ్య, నాయకులు , చిక్క నర్సింహ, గుర్రం రవీందర్, గోశిక రవీందర్, గోశిక కరుణాకర్, అమృతం దశరథ, వెంకటేశం, శ్రీశైలం, అంజయ్య, అశోక్, జయప్రకాష్, కోటేశ్వర్, పాండురంగం, ధనుంజయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలో కొండా లక్ష్మణ్‌బాపూజీ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో కేఎల్‌బీటీ వ్యవస్థాపక అధ్యక్షుడు పున్న రమేష్ , కేఎల్‌బీటీ అధ్యక్షుడు కొంగరి గోవర్ధన్, అయిటిపాముల పెద్దులు, వనం సత్తయ్య, వనం పురుషోత్తం, గంజి రంగయ్య, కొంగరి నిరంజన్, మిర్యాల సత్తయ్య, నరేష్, పున్న వెంకటేష్, రావీటి రమేష్, ఈపూరి సత్యనారాయణ, గంజి భాస్కర్, రుద్ర వెంకటేష్, పున్న వెంకటేశం, రావీటి సతీష్ పాల్గొన్నారు.